క్లుప్తంగా

లంబాడా జేఏసీ జిల్లా కార్యవర్గం ఎన్నిక

ఖానాపూర్: జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీవో భవన్‌లో బుధవారం రాత్రి జరిగిన సమావేశంలో లంబాడా జేఏసీ జిల్లా కార్యవర్గం ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడిగా భూక్య గోవింద్‌నాయక్, అధ్యక్షుడిగా జాదవ్ అశోక్‌నాయక్, ఉపాధ్యక్షులుగా కిషన్‌నాయక్, భూక్య గోవింద్, సాహెబ్‌రావు, అధికార ప్రతినిధిగా హపావత్ రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా భూక్య రమేష్, సహాయ కార్యదర్శులుగా రోహిదాస్, ఉత్తం, మున్యానాయక్, గుగ్లావత్ రామునాయక్, కోశాధికారిగా గజేందర్, సాంస్కృతిక కార్యదర్శిగా భిక్షపతి, సంయుక్త కార్యదర్శిగా రాధ, సలహాదారులుగా బలరాం, వెంకట్‌రావు, శంకర్, రాజేశ్, మహిళ కార్యదర్శిగా లలిత ఎన్నికయ్యారని అన్నారు. ఎన్నికల అధికారులుగా రామారావ్, గోపాల్‌రావు, జగన్ వ్యవహరించారు.

సప్తమి వేడుకలు ప్రారంభం


వేడుకలు ప్రారంభిస్తున్న గ్రామపెద్దలు

కుంటాల: శ్రీకృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని గురువారం కుంటాలలోని హనుమాన్ ఆలయంలో సప్తమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామంలోని ఆలయాల ఎదుట జెండాలను ఏర్పాటు చేశారు. ఏడు రోజులపాటు ఏకతాళం, భజన కార్యక్రమాలు చేపట్టనున్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

'పైడిపల్లి'ని కలిసిన నేతలు

ఖానాపూర్: ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్ గెలుపు కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఏపీపీఎస్సీ మాజీ సభ్యులు, ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పైడిపల్లి రవీందర్‌రావు అన్నారు. గురువారం రవీందర్‌రావును పలువురు బీఆర్‌ఎస్ నాయకులు తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు సక్కారం శ్రీనివాస్, కారింగుల రాములు, లక్ష్మణ్‌రావు, గంగారావు, సురేశ్, సతీశ్‌రావు, బీసీ రాజన్న, గంజి నర్సయ్య, శ్రీనివాస్‌రావు, రాజన్న, బీసీ రమేశ్, తదితరులు ఉన్నారు.

కిట్లు పంపిణీ

నర్సాపూర్(జి): తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ద్వారా జారీ చేయబడిన కిట్లను గురువారం బీఎల్వోలకు తహసీల్దార్ గజానన్ అందజేశారు. ఆర్‌ఐ వేణుగోపాల్, రికార్డ్ అసిస్టెంట్ కల్యాణి, ఆపరేటర్ ఫిర్దోస్ పాల్గొన్నారు.

మైనార్టీ విద్యార్థులకు సన్మానం

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ సంఘ భవనంలో ఇటీవల ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించిన మైనార్టీ విద్యార్థులను ఘనంగా సన్మానించారు. మైనార్టీ ఎంప్లాయీస్ అసోసియేషన్ నాయకులు రుమాన్ షేక్, అబ్దుల్లా, జరాణవల్, జాయినాబ్ జునేర, మహమ్మద్ సూఫీయానను శాలువా, పూలమాలలతో సన్మానించారు. అతరుద్దీన్, జవాద్ హుస్సేన్, వాహీద్ ఖాన్, ఇంతియాజ్, లాయక్ అలీ, గౌసుద్దీన్, ఫరూక్, రఫీ పాల్గొన్నారు.

సిద్ధమైన ప్రణాళికలు

సోన్: రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రత్యేక నిధి కింద 2023–24కి గాను మంజూరు చేసిన రూ.20 లక్షల నిధులు వినియోగించేందుకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మానసరెడ్డి అధ్యక్షతన ప్రణాళికలు తయారు చేశారు. మండల కేంద్రంలోని ప్రజల అవసరాల నిమిత్తం పనులు అంచనా వేసి ప్రణళికలు సిద్ధం చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగుతో లాభాలు


మాట్లాడుతున్న డీజీఎం రామ్మోహన్

సోన్: మండలంలోని మాదాపూర్‌లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్‌పాం సాగుతో వచ్చే లాభాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కంపెనీ డీజీఎం రామ్మోహన్‌రావ్ మాట్లాడారు. మొక్కలు నీటి ఎద్దడికి గురికాకుండా ఎరువులు, సూక్ష్మదాతు పోషకాలతోపాటు సకాలంలో నీటి తడులు అందించాలని సూచించారు. మూడేళ్ల పంటను కాపాడితే.. 30 ఏళ్ల వరకు ఆదాయం పొందవచ్చన్నారు. అనంతరం వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్ మాట్లాడుతూ వరి, మొక్కజొన్న, పసుపు, సోయా పంటల సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాజనర్సింహారెడ్డి, రోహిత్, ఏఈఓ అశోక్‌కుమార్, భూమయ్య, శ్రీకాంత్ పలువురు రైతులు పాల్గొన్నారు.


ఖానాపూర్‌లో జాన్సన్‌నాయక్‌కు రాఖీ కడుతున్న మహిళలు


నిర్మల్‌లో మంత్రి ఐకేరెడ్డికి రాఖీ కడుతున్న సోదరి


ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి రాఖీ కడుతున్న లోకేశ్వరం ఎంపీపీ లలిత


లక్ష్మణచాంద కేజీబీవీలో..


ముధోల్ శిశుమందిర్ పాఠశాలలో రాఖీ కడుతున్న విద్యార్థులు


కుభీర్‌లో రాఖీ కడుతున్న సోదరి


కుంటాల మండలం కల్లూర్‌లో..


తానూరులో రాఖీ కడుతున్న చిన్నారి


నిర్మల్‌లో రాఖీ కడుతున్న చిన్నారి


రాజేందర్‌కు రాఖీ కడుతున్న పెంబి జెడ్పీటీసీ


నిర్మల్ గాయత్రి టౌన్‌షిప్‌లో..

ఆనందంగా రక్షాబంధన్

అన్నాచెల్లెళ్లు.. అక్కాతమ్ముళ్ల బంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను జిల్లాలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆడబిడ్డలు తమ సోదరుల వద్దకు వెళ్లి రాఖీలు కట్టారు. నాకు నీవు రక్ష.. నీకు నేను రక్ష..మనం దేశానికి రక్ష అంటూ రాఖీ కట్టి సోదరులకు మిఠాయిలు తినిపించారు. లోకేశ్వరం ఎంపీపీ లలిత ముధోల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి రాఖీ కట్టారు. నిర్మల్‌లోని తన నివాసంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి సోదరీమణులు రాఖీలు కట్టి ఆశీర్వదించారు. నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ గండ్రత్ ఈశ్వర్‌కు విద్యార్థులు, బ్రహ్మకుమారీలు రాఖీలు కట్టారు. లోకేశ్వరం శివాలయంతోపాటు గోదావరి ఒడ్డునున్న బ్రహ్మేశ్వరాలయంలో మహిళలు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. హైదరాబాద్ శామీర్‌పేటలోని తన నివాసంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు పెంబి జెడ్పీటీసీ సభ్యులు జానుబాయి రాఖీ కట్టారు. అనంతరం ఖానాపూర్ నియోజకవర్గ సమస్యలు చర్చించారు. - సాక్షి నెట్‌వర్క్

బీటీ రోడ్డు పనులు పరిశీలన

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని పోస్టాఫీసు నుంచి బంగల్‌పేట్ వినాయక్ సాగర్ వరకు చేపట్టిన బీటీ రోడ్డు పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సహకారంతో రూ.3 కోట్ల నిధులతో బీటీ రోడ్డు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు. వారి వెంట కమిషనర్ సి.వి.ఎన్ రాజు, ఏఈ హరిభువన్, కౌన్సిలర్లు లక్కాకుల నరహరి, మేడారం అపర్ణ–ప్రదీప్, అబ్దుల్ మతిన్, కాంట్రాక్టర్ తదితరులు ఉన్నారు.

రాజారాం మహరాజ్ జయంతి

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని రామ్‌నగర్ కైకాడి సమాజ్‌లో గురువారం సంత్ సద్గురు రాజారాం మహరాజ్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు తారక రఘువీర్, అన్వర్ పాషా, కాలనీవాసులు ఉన్నారు.

అవదూత్ మహరాజ్ విగ్రహావిష్కరణ


మండపంలో విగ్రహం

సారంగాపూర్: మండలంలోని ప్యారమూర్ దత్తాశ్రమ నిర్వాహకులు అవదూతానంద సరస్వతీ మహరాజ్ స్వామివారి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా వేద పండితుల మంత్రోచ్ఛరణలు, మహరాజ్ భక్తుల ఆధ్వర్యంలో విగ్రహావిష్కరణ చేపట్టారు. ముంబై, పుణె, గోవా, తదితర సుదూర ప్రాంతాల నుంచి భక్తులు హాజరై ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ ఆధర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అట్ల మహిపాల్‌రెడ్డి, సర్పంచ్ దివ్యరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు లింగారెడ్డి, శేఖర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ముత్యంరెడ్డి తదితరులు ఉన్నారు.

అందరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి


ముధోల్‌లో చెక్కులు అందుకున్నవారితో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసా: అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. గురువారం ముధోల్ మండల పరిషత్ కార్యాలయంలో 16 మంది మైనార్టీలకు ఒక్కొక్కరికి రూ.లక్ష విలువైన చెక్కు అందజేశారు. ఎంపీడీవో సురేశ్‌బాబు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, సయ్యద్ కాలీద్, ఎంపీటీసీలు ఆత్మస్వరూప్, గంగాధర్, పోతన్నయాదవ్, బషీర్, అశోక్, అహ్మద్ తదితరులు ఉన్నారు.

భైంసాటౌన్: మైనారిటీలకు ప్రభుత్వం అందిస్తున్న రూ.లక్ష ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. గురువారం భైంసా మున్సిపల్ కార్యాలయంలో 49 మంది మైనార్టీలకు రూ.లక్ష చొప్పున చెక్కులు అందజేశారు. వైస్ చైర్మన్ ఎండీ జాబీర్ అహ్మద్, ఇంతియాజ్ ఉల్ హక్, ఫైజుల్లాఖాన్, బీఆర్‌ఎస్ నాయకులు పి.కృష్ణ, తోట రాము, కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అభివృద్ధి

- డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు


కాంగ్రెస్‌లో చేరిన వారితో శ్రీహరిరావు

లక్ష్మణచాంద: కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అంది అభివృద్ధి చెందుతారని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో లక్ష్మణచాందకు చెందిన పలువురు కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శ్రీహరిరావు మాట్లాడుతూ 108, 104, ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్‌దేన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అట్ల రాంరెడ్డి, రవీందర్ రెడ్డి, ఒడ్నాల రాజేశ్వర్, ప్రతాప్‌రెడ్డి, ఈటెల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ వైపే ప్రజల చూపు..

కుభీర్: బీఆర్‌ఎస్ పాలనతో విసిగిపోయి ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఆ పార్టీ నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి కుభీర్‌లో విలేఖరులతో మాట్లాడారు. బంగారు తెలంగాణను భూములు అమ్మనిదే ప్రభుత్వం నడవని స్థితికి దిగజార్చారన్నారు. అనంతరం కార్యకర్తలను అడిగి పలు విషయాలు తెలుసుకున్నారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ గంగారెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.

మైనార్టీలను మోసం చేసేందుకు యత్నం..

నిర్మల్‌చైన్‌గేట్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం మైనారిటీ బంధు పేరిట ముస్లింలను మోసం చేసేందుకు యత్నిస్తోందని డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరిరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని అస్రా కాలనీకి చెందిన పలువురు ముస్లిం మైనార్టీ యువకులు గురువారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మైనారిటీ బంధు పథకంతో రాజకీయ లబ్ధి పొందేందుకు ఇలాంటి వాగ్దానాలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో అర్జుమాన్ అలీ, జునైత్, మతిన్, ఖీజర్ తదితరులు పాల్గొన్నారు.

బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు


నిర్మల్‌లో పూజలో పాల్గొన్న భక్తులు

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని గండి రామన్న క్షేత్రంలో కొలువుదీరిన సాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. రాఖీ పౌర్ణమి కావడంతో సమీప ప్రాంతాల భక్తులు తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అన్నదానం చేశారు. అన్నదాతలుగా నిలిచిన లక్కడి వనిత–నర్సారెడ్డి, అశ్విని–అరవింద్ రెడ్డి, బొస్లే రాధిక–ప్రకాశ్ దంపతులను ఆలయ చైర్మన్ ఆలయ సింగిల్ ట్రస్ట్ చైర్మన్ లక్కడి జగన్మోహన్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో సాయి దీక్ష సేవా సమితి సభ్యులు జైపాల్‌రెడ్డి, ఉప్పుల నందు, జిందం గోవర్ధన్, సోమేశ్, భూషణ్, చౌదరి, ఆమెడ శ్రీధర్, నరాల రేణుకదాస్ తదితరులు పాల్గొన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూర్ సాయిబాబా ఆలయంలో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల పూజలు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

ఆదర్శప్రాయుడు సాఠే

భైంసారూరల్: అన్నాభావు సాఠే ఆదర్శప్రాయుడని మండలంలోని లింగా సర్పంచ్ గణేశ్ అన్నారు. గురువారం మండలంలోని లింగా గ్రామంలో అన్నాభావు సాఠే జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ శంకర్, ఎంపీటీసీ రజాక్, కోఆప్షన్ సభ్యుడు గజానంద్, భైంసారూరల్ సీఐ నైలు, రమేశ్, సంజీవ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

పెంచికల్‌పాడ్‌లో..

కుంటాల: మండలంలోని పెంచికల్‌పాడ్ గ్రామంలో గురువారం అన్నాభావు సాఠే జయంతి నిర్వహించారు. మాజీ సర్పంచ్ దిగంబర్ పటేల్, వీడీసీ చైర్మన్ ప్రసాద్ సభ్యులు పాల్గొన్నారు.

కుంటాల ప్రిన్సిపాల్‌గా తుకారాం

కుంటాల: ప్రభుత్వం ఇటీవల కుంటాల మండలానికి జూనియర్ కళాశాల మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈమేరకు లోకేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్న జి.తుకారాంకు కుంటాలలోని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు అప్పగించినట్లు డీఐఈవో పరుశురాం వెల్లడించారు. గురువారం తుకారాం బాధ్యతలు స్వీకరించారు.

ఇన్‌చార్జి పాలనతో ఇక్కట్లు

- కీలక పోస్టుల ఖాళీలతో కుంటుపడుతున్న మండలాభివృద్ధి
- ఒక్కో అధికారికి రెండు చోట్ల బాధ్యతలు
- పూర్తిస్థాయిలో ప్రజలకు అందని సేవలు
- సమస్యలు పరిష్కరించాలని వేడుకోలు


ఖాళీగా మండల వ్యవసాయాధికారి కుర్చీ

తానూరు: వివిధ శాఖల్లో పూర్తిస్థాయి అధికారులున్నప్పుడే ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయి. ప్రత్యేక అధికారులు కాకుండా ఇన్‌చార్జీలు ఉంటే ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందించలేరు. తానూరు మండలంలో పలు శాఖలకు ఇన్‌చార్జి అధికారులు కొనసాగుతున్నారు. దీంతో వారు ఏయే సమయానికి కార్యాలయానికి వచ్చి వెళ్తున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో వివిధ సేవల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి సమస్య పరిష్కరించాలని మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

మండలంలో ఖాళీ పోస్టులు ఇవే..

తానూరు మండలంలో వివిధ శాఖల్లో కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో అభివృద్ధి కుంటుపడుతుంది.ఎంఈవో, వ్యవసాయ అధికారి, ఈజీఎస్ ఏపీవో, పశువైద్యాధికారి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇతర మండలాల అధికారులకు అదనంగా మండల ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడంతో వారు సరిగా పర్యవేక్షించడం లేదు. ఒక్కో అధికారికి రెండు, మండలాల బాధ్యతలు ఉండటంతో వారు ఎక్కడా పూర్తిస్థాయిలో విధులు నిర్వర్తించడం లేదు.

పంట సాగుపై అవగాహన కరువు

నాలుగేళ్లుగా మండల వ్యవసాయాధికారి పోస్టు ఖాళీగా ఉంది. లోకేశ్వరం మండల వ్యవసాయ అధికారికి తానూరు ఏవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయన ఎప్పుడో ఓసారి మండలానికి వచ్చి వెళ్తున్నారు. దీంతో ఆధునిక సాగు పద్ధతులు రైతులకు తెలియడం లేదు. ఏ చిన్న పని కోసమైనా లోకేశ్వరం మండలానికి తానూరు మండల రైతులు పరుగులు తీయాల్సి వస్తోంది.

నాలుగేళ్లుగా ఇన్‌చార్జి ఎంఈవోనే..

మండలంలో నాలుగేళ్లుగా ఇన్‌చార్జి ఎంఈవోగా భైంసా మండల ఎంఈవోనే విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో పాఠశాలలపై పర్యవేక్షణ లేక విద్యావ్యవస్థ గాడితప్పుతోంది. సగానికి పైగా పాఠశాలల్లో సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. మండలంలో 45 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. సర్దుబాటులో భాగంగా నియమించిన ఉపాధ్యాయులతో నెట్టుకొస్తున్నారు.

ఖాళీగా ఏపీవో, పశువైద్యాధికారి పోస్టులు..

ఇక్కడ పనిచేసిన ఏపీవో బాసర మండలానికి బదిలీ కావడంతో మూడేళ్లుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. దీంతో గ్రామాల్లో పల్లె ప్రకృతివనాలు, హరితహారంలో నాటిన మొక్కలపై పర్యవేక్షణ కరువైంది. భోసిలో పశువైద్యాధికారి పోస్టు ఖాళీగా ఉండడంతో పశుపోషకులు ఇబ్బంది పడుతున్నారు. తాత్కాలికంగా కంపౌండర్‌ను నియమించినా సేవలు అందడం లేదని సమీప గ్రామాల రైతులు వాపోతున్నారు.

అవగాహన కల్పించాలి



మండలానికి పూర్తిస్థాయి వ్యవసాయ అధికారి లేకపోవడంతో పంటలకు ఎలాంటి మందులు వాడాలో రైతులకు తెలియడం లేదు. సబ్సిడీ పరికరాలు, ఆధునిక సాగు పద్ధతులు ఎవరూ చెప్పడం లేదు. పూర్తిస్థాయి అధికారిని నియమించి సాగుపై అవగాహన కల్పించాలి. – చంద్రకాంత్, రైతు, ఉమ్రి(కే)

ఇబ్బంది పడకుండా చూడాలి



మండలంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలి. భోసి పశువైద్యశాలలో పశువైద్యాధికారి పోస్టు ఖాళీగా ఉండడంతో వైద్య సేవలు అందడం లేదు. పశుపోషకులు ఇబ్బంది పడకుండా సమస్య పరిష్కరించాలి. – గంగాధర్, రైతు, బోరిగాం

అటెన్షన్ ప్లీజ్.. కోతకు గురైన రోడ్డు



లోకేశ్వరం: మండలంలో సాథ్‌గాం నుంచి పెండిపల్లి గ్రామాలకు వెళ్లే తారురోడ్డు ఇటీవలి వర్షాలకు దెబ్బతింది. సుద్దవాగు వరద ఉధృతికి సాథ్‌గాం శివారులో రోడ్డు పక్కన కోతకు గురవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: రఘువంశీ, పీఆర్ ఏఈ, లోకేశ్వరం, ఫోన్: 95506 07360

నిధులు విడుదల

ఖానాపూర్: పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీ మహాలక్ష్మి ఆలయ అభివృద్ధికి రూ. రెండు లక్షల నిధులు విడుదల అయ్యాయని ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయ కమిటీ ఖాతాలో జమ చేసినట్లు వారు పేర్కొన్నారు.